జగిత్యాల: బతుకమ్మలతో జడ్జి నీలిమ, అధ్యాపకులు

రాయికల్: పట్టణంలో బతుమ్మ ఆడుతున్న విద్యార్థులు

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- జిల్లా జడ్జి నీలిమ
- ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

జగిత్యాల, సెప్టెంబర్ 28: తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని జిల్లా జడ్జి నీలిమ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం, సాంస్కృతిక శాఖ, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, నేటి యువత బతుకమ్మ గురించి తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న సరస్వతీ మాత విగ్రహానికి పూజలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కందుకూరి శ్రీనివాస్, ఎన్‌సీసీ అధికారి రాజు, అధ్యాపకులు సురేందర్, సాయి మధుకర్, గోవర్ధన్, రామచంద్రం, రజిత, సుప్రియ, ప్రతిభ, కవిత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, సెప్టెంబర్ 28: పట్టణంలోని విస్డం హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ, దసరా వేడుకలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సారంగాపూర్: భోజన విరామ సమయంలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల నిరసన

సారంగాపూర్, సెప్టెంబర్ 28: సారంగాపూర్ ఎమ్మార్సీలో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. జీవో నంబర్ 25ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్, సెప్టెంబర్ 28: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో యూఎస్బీసీ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, ఆగమయ్య, మల్లికార్జున్, పద్మనాభం, రవీందర్, గంగరాజు, నాగభూషణం, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

వంతెనకు మరమ్మతులు చేయిస్తాం

సారంగాపూర్, సెప్టెంబర్ 28: బీర్‌పూర్‌లోని ఇందిరానగర్ సమీపంలో కెనాల్‌పై నిర్మించిన వంతెనకు మరమ్మతులు చేయిస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. బీర్‌పూర్ మండల కేంద్రంలోని ఇందిరానగర్ సమీపంలో కెనాల్‌పై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారడంతో శనివారం ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు. బీర్‌పూర్ పోలీసులతో మాట్లాడి ట్రాఫిక్ డైవర్ట్ చేయాలని సూచించారు. సోమవారం నుంచి మరమ్మతులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

B.Ed. (Admissions)
Few Management seats are available with affordable Fee at
Alexander B.Ed.College
Urdu, English, Telugu Medium in Mugdumpur, Karimnagar.
Cell: 86887 63015, 81794 85260

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో, TEAM-LEADERSగా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th ఆపైన. సెల్: 93930 55164.
NTK-000
BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All
PLOTS FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All
బిల్డింగ్ అమ్మబడును
★బోయినపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో యూనియన్ బ్యాంక్ ఎదురుగా 10 రూంలు గల బిల్డింగ్ అమ్మబడును. 3 రోడ్లు కలవు. వివరాలకు సంప్ర|| సెల్: 87903085014.
NTK-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

జగిత్యాల, సెప్టెంబర్ 28: జిల్లా కేంద్రంలో రోడ్డు భవనాల, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీ రాజ్ అధికారులతో వారి కార్యాలయాల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జగిత్యాల నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులు, చెరువు మత్తడులు, కట్టలు, వంతెనల మరమ్మతుల కోసం అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, వైస్ చైర్మన్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, సెప్టెంబర్ 28: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కల నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల కోరారు. పట్టణంలోని కల్లూరు రోడ్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీడ్ బాల్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు రాజేంద్ర ప్రసాద్, సునీల్, మాధురి, భాగ్య, మధురిమ, లక్ష్మి, వాణి, రోజా రమణి, సౌజన్య, జగన్, శ్రీకాంత్, అశోక్ పాల్గొన్నారు.

జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ

జగిత్యాల కలెక్టరేట్, సెప్టెంబర్ 28: జిల్లా కేంద్రంలోని స్పెషల్ సబ్ జైలును శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ప్రసాద్ సందర్శించారు. జైలులో ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, ఖైదీలతో మాట్లాడారు. ఆర్థిక స్థోమత లేని వారికి ప్రభుత్వం తరపున ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఖైదీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ చంద్రమోహన్, న్యాయవాదులు సతీశ్, విజయ్‌కృష్ణ, జైలర్ మొగిలేశ్, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

మల్లాపూర్, సెప్టెంబర్ 28: మండల కేంద్రంతో పాటు ముత్యంపేట, చిట్టాపూర్, గుండంపల్లి, సాతారం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, నాయకులు దేవ మల్లయ్య, ఏనుగు రాంరెడ్డి, శరత్‌గౌడ్, కొమ్ముల జీవన్‌రెడ్డి, తదితరులున్నారు.

రైతుల శ్రేయస్సే ధ్యేయం

సారంగాపూర్, సెప్టెంబర్ 28: రైతుల శ్రేయస్సే ధ్యేయంగా సహకార సంఘాలు పని చేస్తున్నాయని సారంగాపూర్ సహకార సంఘం అధ్యక్షుడు ఏలేటి నర్సింహా రెడ్డి పేర్కొన్నారు. సారంగాపూర్ సహకార సంఘ కార్యాలయ ఆవరణలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ చైర్మన్ ఏలేటి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి పాటుపడాలన్నారు. సమావేశంలో సహకార సంఘం వైస్ చైర్మన్ పల్లపు బాపురాజు, డైరెక్టర్లు కోండ్ర రాంచందర్ రెడ్డి, ఎండీ ఇబ్రహీం, చిట్నేని రవీందర్ రావు, పన్నాల మోహన్ రెడ్డి, కాయితి శేఖర్ రెడ్డి, బొమ్మ లక్ష్మి, దాసరి శాంతమ్మ, కార్యదర్శి లైశెట్టి శివకుమార్, సిబ్బంది భూమేశ్, వరుణ్, శ్రీను, శ్రీధర్, సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ

రాయికల్/సారంగాపూర్, సెప్టెంబర్ 28: రాయికల్, సారంగాపూర్, బీర్‌పూర్ మండల పరిషత్ కార్యాలయాల్లో మంచినీటి సహాయకులకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ రమేశ్, ఎంపీడీవో చిరంజీవి, మిషన్ భగీరథ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు రామారావు, జలెందర్ రెడ్డి, ఎంపీవోలు శశికుమార్, రామకృష్ణ రాజు, టీవోటీ రాజేందర్ ఏఈలు వినయ్, చందన, తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ సభ్యుడికి పరామర్శ

కథలాపూర్, సెపెంబర్ 28: కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన టీపీసీసీ సభ్యుడు తొట్ల అంజయ్య తండ్రి తొట్ల లింగయ్య ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు చెదలు సత్యనారాయణ, వెలిచాల సత్యనారాయణ, భైర మల్లేశం, గంగాధర్ తదితరులున్నారు.

మున్సిపల్ కార్మికులకు సేఫ్టీ వస్తువుల పంపిణీ

రాయికల్, సెప్టెంబర్ 28: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్మన్ మోర హన్మాండ్లు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు సేఫ్టీ వస్తువులను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

మారుతీనగర్, సెప్టెంబర్ 28: మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా, సఫాయి మిత్ర సురక్ష శహర్ కార్యక్రమాల్లో భాగంగా పారిశుధ్య కార్మికులకు శనివారం పీపీఈ కిట్లను మున్సిపల్ కమిషనర్ మోహన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈ నాగేశ్వరరావు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు తుది జాబితాల ప్రదర్శన

రాయికల్/మల్యాల/కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 28: మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో తుది ఓటరు జాబితాలను ఎంపీడీవో, జిల్లా సహాయ ఎన్నికల అధికారి చిరంజీవి శనివారం ప్రదర్శించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. మల్యాల మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు తుది జాబితాలను కార్యదర్శులు ప్రదర్శించగా, మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఓటర్ల తుది జాబితాలను ఎంపీవో ప్రవీణ్ ప్రదర్శించారు. కోరుట్ల మండలంలోని 15 గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డులపై ఓటర్ల తుది జాబితాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా తరహా చట్టం తేవాలి

జగిత్యాల/కోరుట్ల, సెప్టెంబర్ 28: జిల్లాలో హైడ్రా తరహా చట్టం అమలు చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని శనివారం కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ తెలిపారు. ఆయన వెంట కోరుట్ల డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు విశ్వనాథం, నాయకులు సుదర్శన్, షాహిద్ మహ్మద్ షేక్ తదితరులున్నారు.

తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదే

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 28: వయో వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని, విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డీవో, వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ మధుసూదన్ హెచ్చరించారు. పట్టణంలోని ఆర్డీవో చాంబర్‌లో శనివారం వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలైన కేసుల్లో కొడుకులు, కోడళ్లను, కూతుళ్లను పిలిపించి ఆర్డీవో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆర్డీవో కార్యాలయ ఏవో తఫజుల్ హుస్సేన్, గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాశ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలి

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 28: జిల్లా కేంద్రంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా భూమేశ్వర్, ఉపాధ్యక్షులుగా సురేశ్, రాంబాబు, సంయుక్త కార్యదర్శులుగా రాజు, రాజయ్య, కోశాధికారిగా లక్ష్మీరాజంను నియమించారు.

శ్రీకృష్ణుడి విగ్రహం ధ్వంసం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 28: కల్లెడ గ్రామంలో గడికోట ప్రాంతంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం ధ్వంసం చేశారు. జగిత్యాల రూరల్ ఎస్ఐ సదాకర్ విగ్రహాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానా

మారుతీనగర్, సెప్టెంబర్ 28: వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ మోహన్ హెచ్చరించారు. పట్టణంలో పలు టిఫిన్ సెంటర్లలో శనివారం మున్సిపల్ అధికారులు తనిఖీలు చేశారు. పలు టిఫిన్ సెంటర్ల యజమానులకు రూ.3వేలు జరిమానా విధించారు. ఈ దాడుల్లో డీఈ నాగేశ్వరరావు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఈఈ మారు విష్ణు, జవాన్ ముజీబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

కొడిమ్యాల, సెప్టెంబర్ 28: కొడిమ్యాల మండలంలోని పూడూర్, అప్పారావుపేట పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్‌ను సస్పెండ్ చేస్తూ శనివారం కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పారావుపేట గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లకు అనుమతులు ఇవ్వడంపై సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు ఎంపీడీవో స్వరూప తెలిపారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

కోరుట్ల, సెప్టెంబర్ 28: పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు మున్సిపల్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీరు మహేశ్, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, కరస్పాండెంట్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 28: గుమ్లాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కాలనీలోని మురుగు కాలువలను శుభ్రం చేసి, పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని డంప్ యార్డుకు తరలించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ ఆహార మేళా

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28: మండల కేంద్రంలో మండల స్థాయి పోషణ్ ఆహార మేళా కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలోఎంపీడీవో చంద్రశేఖర్, వైద్యాధికారి హరీశ్, ఏపీఎం శంకర్, కార్యదర్శి రామకృష్ణ, సీసీ సురేఖ పాల్గొన్నారు.

వయోవృద్ధుల పోషణ, సంరక్షణపై అవగాహన

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 28: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జగిత్యాలలోని పెన్సనర్ భవనంలో వయోవృద్ధుల పోషణ, సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల సంరక్షణ చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ అశ్విని, హేమశ్రీ, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు రవీందర్, మురళీకృష్ణ, రవీందర్ పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 28: ఎన్‌హెచ్ 63లో భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని శనివారం ఆర్డీవో కార్యాలయంలో కల్లెడ, తదితర గ్రామాల రైతులు వినతి పత్రం అందజేశారు. భూములు పోతున్నందున తాము జీవనాధారం కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

వయోవృద్ధులకు సత్కారం

సారంగాపూర్, సెప్టెంబర్ 28: మండలంలోని అర్పల్లి గ్రామంలో వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శనివారం గ్రామంలోని వృద్ధులను సీడీపీవో వాణిశ్రీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లచ్చనాయక్ తండాలో గ్రామసభ

సారంగాపూర్, సెప్టెంబర్ 28: మండలంలోని లచ్చనాయక్ తండా గ్రామంలో శనివారం గ్రామ ప్రత్యేకాధికారి లాస్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా లచ్చనాయక్ తండాలోని కొత్త పల్లికి చెందిన గ్రామస్తులు తమకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ సభలో ప్రత్యేకాధికారికి వినతి పత్రం అందజేశారు.

కల్వకోటలో పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్

మేడిపల్లి, సెపెంబర్ 28: మండలంలోని కల్వకోట గ్రామాన్ని పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్, డీపీవో రఘువరణ్ శనివారం సందర్శించారు. జాతీయ పంచాయతీ అవార్డుకు ఎంపికలో భాగంగా గ్రామంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సబ్‌సెంటర్లలో సౌకర్యాలు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో నీరజ, ఏపీఎం గట్ల అశోక్, ఏపీవో నవీన్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 28: గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు, సిబ్బందికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ సిబ్బంది, కారోబార్ల సంఘం మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు వాసాల రాములు కోరారు. ఈమేరకు శనివారం చౌలమద్ది గ్రామానికి వచ్చిన తెలంగాణ పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.

భగత్‌సింగ్ జయంతి

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 28: జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి సభ్యులు ఏసీఎస్ రాజు, అక్కినపెల్లి కాశీనాథం, వేముల పోచమల్లు, వేముల దేవరాజం, సింగం గంగాధర్, మ్యాన సుధాకర్, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, కస్తూరి లక్ష్మారెడ్డి, మాడిశెట్టి మల్లేశం, బాసెట్టి దుబ్బరాజం, ఎడమల వెంకట్‌రెడ్డి, సిరిపురం గంగారాం, గాదాసు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

అలరించిన స్వాగతోత్సవం

కోరుట్ల, సెప్టెంబర్ 28: పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో శనివారం రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆవిష్కార్-2024 పేరిట స్వాగతోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ-అంజయ్య గౌడ్, మాస్ట్రో జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ మహ్మద్ అబ్దుల్ బారీ, రామకృష్ణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సకినాల రాజు, రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, సెప్టెంబర్ 28: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్వాగతోత్సవం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రిన్సిపాళ్ల సంఘం అధ్యక్షుడు రమేశ్‌బాబు మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. హర్యాణలో జరిగిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొన్న వలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఈవోకు సత్కారం

వెల్గటూర్, సెప్టెంబర్ 28: వెల్గటూర్ ఎంఈగా బాధ్యతలు చేపట్టిన బోనగిరి ప్రభాకర్‌ను శనివారం మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, పద్మనాభం, మల్లికార్జున్, ఆగమయ్య, రవీందర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, మండలంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

ఎస్ఐల బదిలీ

జగిత్యాల కలెక్టరేట్, సెప్టెంబర్ 28: జిల్లాలో ఇద్దరు ఎస్ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ అశోక్ కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల టౌన్ పీఎస్ ఎస్ఐ సుధీర్‌రావును రాయికల్‌కు, వీర్‌లో ఉన్న కిరణ్‌కుమార్‌ను జగిత్యాల టౌన్‌కు బదిలీ చేశారు. రాయికల్ ఎస్ఐ అశోక్ సస్పెన్షన్ కాగా, అతడి స్థానంలో సుధీర్‌రావుకు పోస్టింగ్ ఇచ్చారు.

దేహదానానికి రిటైర్డ్ టీచర్ అంగీకారం

నారాయణ గౌడ్‌కు భగత్‌సింగ్ చిత్రపటం అందజేస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల, సెప్టెంబర్ 28: జిల్లా కేంద్రంలోని 36వ వార్డుకు చెందిన రిటైర్డ్ టీచర్ పొన్నం నారాయణ గౌడ్ మరణాంతరం తన దేహాన్ని జగిత్యాల మెడికల్ కళాశాలకు అప్పగించేందుకు అంగీకార పత్రాన్ని శనివారం డాక్టర్ సంజయ్‌కుమార్‌కు అందజేశారు. కాగా, నారాయణ గౌడ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి, భగత్‌సింగ్ చి